# గంజాయిని తరలిస్తున్న ముగ్గురు అరెస్టు




**కంభం-నవభూమి:**గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ మల్లికార్జున చెప్పారు. సోమవారం సాయంత్రం కంభం సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మల్లికార్జున మాట్లాడుతూ నెల్లూరు జిల్లా బాలయ్యపల్లి మండలం జిలిగాం గ్రామానికి చెందిన మామిళ్ల శ్రీనివాసులు, కృష్ణా జిల్లా గుడివాడ గ్రామానికి చెందిన వీరిశెట్టి వెంకటేష్, కంభం మండలం శీలంవీధికి చెందిన గంటా నవీన్ నిత్యం గంజాయి సేవించేవారు. గంజాయికి అలవాటుపడ్డ ఈ ముగ్గురు వైజాగ్‌కు చెందిన ఓ సాధువు వద్ద నుంచి గంజాయిని తక్కువ రేటుకు కొనుగోలు చేసి గంటా నవీన్ ద్వారా కంభం, బేస్తవారపేట మండలాల్లోని చుట్టుపక్కల గ్రామాల్లో అమ్ముకుని ఎక్కువ లాభాలు పొందేందుకు పథకం వేశారు. ఈక్రమంలో ఈనెల 14న విశాఖ నుంచి 2 కిలోల గంజాయిని తెచ్చి బేస్తవారపేట మండలం మోక్షగుండం గ్రామంలోని ముక్తేశ్వరస్వామి గుడి వద్ద ఉన్న మామిళ్ల శ్రీనివాసులుకు కిలో రూ.8వేల చొప్పున అమ్మాడు. ఆ గంజాయిని గుడి వద్ద ప్యాక్ చేస్తే చెడ్డ పేరు వస్తుందని భావించిన శ్రీనివాసులు, వీరిశెట్టి వెంకటేష్, గంటా నవీన్ గంజాయిని కంభం తీసుకొచ్చి చిన్న చిన్న ప్లాస్టిక్ కవర్లలో పెట్టి విక్రయించాలని భావించారు. దీంతో రావిపాడు పొలాల్లోని చెట్ల కింద పొట్లాలు కట్టాలని ఆటోలో తీసుకుని వెళ్తుండగా కంభం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా గమనించిన ఆ ముగ్గురు ఆటో దిగి నడిచి వెళ్తున్నారు. అనుమానం వచ్చిన పోలీసులు తనిఖీ చేయగా వారి వద్ద 2.150 కిలోల గంజాయి పట్టుబడింది.

# నేడు శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయ హనుమాన్ జయంతి మహోత్సవాలు



**దెందులూరు మే 20 నవభూమి** :ఏలూరు జిల్లా కైకలూరు మండలం పందిరిపల్లిగూడెం గ్రామంలోని శ్రీ సువర్చలా సమేత శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయ హనుమాన్ జయంతి మహోత్సవాలు అంగరంగ వైభవంగా 21వ తేదీ నుండి 22వ తేదీ వరకు రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతాయని శ్రీ సువర్చల సమేత శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. 21వ తేదీ ఉదయం బుధవారం ఏడు గంటల 45 నిమిషాలకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమలపాకు వచ్చిన తోపాటు వినాయక పూజ పుణ్యవచనం పంచ గమ్యం దీక్షాధారణ అఖండ దీపారాధన మండపారాధన మంత్రపుష్పం తీర్థప్రసాదా మంత్రాలతో నిర్వహించడం జరుగుతుందని శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# గోపన్నపాలెంలో ఘనంగా విద్యుత్ సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ బొర్రా చందు జన్మదిన వేడుకలు

**మిల్లు బాబు యువసేన దెందులూరు మండల అధ్యక్షులు బొర్రా చందు జన్మదిన వేడుకలు**





**దెందులూరు మే 20 నవభూమి** :తెలుగుదేశం పార్టీ యువ నేత దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు యువసేన దెందులూరు మండల అధ్యక్షులు, మరియు గాలాయగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ గోపన్నపాలెం గ్రామానికి చెందిన యువనేత బొర్రా చందు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, తెలుగు నియోజకవర్గ యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, సాని గూడెం గ్రామ మాజీ సర్పంచ్ సాగునీటివినియోగదారుల సంఘం అధ్యక్షులు యలమర్తి శీను బాబు, టిడిపి యువ నేత వెన్నమనేని రాజా, గాలయిగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, పూజారి రాజశేఖర్, దోరేపల్లి రమేష్, పూజారి వెంకటరత్నం నాయుడు, తోపాటు పలువురు టిడిపి నేతలు ఆధ్వర్యంలో చందు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి చందు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గోపన్నపాలెంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు, టిడిపి సీనియర్ నాయకులు మారగాని సత్యనారాయణ, చమ్మలమూడి రాము, బజారు గణేషు, తోట రామకృష్ణ, తోపాటు పలువురు టిడిపి నేతలు చందు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం

**ప్రధాన కార్యదర్శిగా పోకల రాంబాబు నియామకం**



**దెందులూరు మే 20 నవభూమి** :వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దెందులూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దెందులూరు సహకార సంఘం బ్యాంకు మాజీ అధ్యక్షులు పోకల రాంబాబును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియమ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోకల రాంబాబు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని కోటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ ఆదేశాల ప్రకారం పోరాటం చేస్తానని అన్నారు.

# అనధికార నిర్మాణాలకు నోటీసులు జారీ చేయండి

**నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్**



**నెల్లూరు,మే 20,నవభూమి:**నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో అనధికారంగా నిర్మాణం అవుతున్న భవనాలకు నోటీసులు జారీ చేసి ఛార్జ్ సీట్ ఫైల్ చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు.పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక వనంతోపు, భక్తవత్సల నగర్,కరెంట్ ఆఫీస్ కూడలి తదితర ప్రాంతాలలో కమిషనర్ మంగళవారం పర్యటించారు.డివిజన్ పరిధిలో అవసరమైన ప్రాంతాల్లో నూతన డ్రైను కాలువల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణానికి అంచనాలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ సూచించారు.రోడ్లను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలను చేపట్టవద్దని అనధికార నిర్మాణాలను తప్పనిసరిగా కూల్చివేస్తామని కమిషనర్ హెచ్చరించారు.డ్రైను కాలువలను ఆక్రమిస్తూ చేపట్టిన ర్యాంపులు, మెట్ల నిర్మాణాలను తొలగించి అవసరమైన చోట సిల్ట్ తొలగింపు పనులను చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచాలి

◆ చెత్త వేసే షాపులపై జరిమానాలు వసూలు చేయాలి ◆ అనంతపురం ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అనంతపురం, మే 20 నవభూమి** :ఆర్టీసీ బస్టాండ్ ను పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేసే షాపులపై జరిమానాలు ఖచ్చితంగా వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను జిల్లా ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్ ఆవరణంలో ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయడంతో జిల్లా కలెక్టర్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. డస్ట్ బిన్లలో వేయకుండా చెత్తను బయట పడేస్తున్నారని, పరిశుభ్రత చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బస్టాండ్ లో అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. స్టాల్స్ ఎదుట డస్ట్ బిన్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. స్టాల్స్ ఎదుట డస్ట్ బిన్స్ లేకపోవడంతో వారి నుంచి జరిమానాలను వసూలు చేయాలన్నారు. బస్టాండ్ ఆవరణంలోని రెండు షాపులపై 25 వేల రూపాయల చొప్పున జరిమానా విధించి వసూలు చేయాలని, అప్పటివరకు రెండు షాప్ లను మూసివేయించాలన్నారు. బస్టాండ్ ఆవరణంలోనూ, ప్రతి స్టాల్ ముందు కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎవరు కూడా బయట చెత్త వేయకుండా చూడాలన్నారు. డ్రైనేజ్‌ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా చూసుకోవాలన్నారు. బస్సులు నిలిపే ఫ్లాట్ ఫార్మ్ వద్ద నేమ్ బోర్డ్స్ స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్ ఆవరణంలో ఉన్న గుంతలను పూడ్చి సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్లు కూడా అనునిత్యం శుభ్రం చేస్తూ ఉండాలన్నారు. ఈ సందర్భంగా స్వీపర్లతో మాట్లాడుతూ వారి విధులు నిర్వహించే తీరుపై ఆరా తీశారు. ప్రయాణికులతో మాట్లాడి సౌకర్యాల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిపో మేనేజర్ నాగభూపాల్, స్టేషన్ మేనేజర్ మూర్తి, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# యోగా చేయండి.. ఆరోగ్యంగా జీవించండి

◆ మెగా యోగాసాధనలో పాల్గొని.. యోగా చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్





**నెల్లూరు,మే 20,(నవభూమి):**:శ్వాసపై ధ్యాసతో యోగాను సాధన చేస్తే ఆసుపత్రులకు వెళ్ళనవసరం లేని ఆరోగ్యకర జీవితం సొంతమవుతుందని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు.జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక ఏర్పాట్లలో భాగంగా మంగళవారం ఉదయం నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన మెగా యోగాసాధనలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన రాష్ట్రంలోని విశాఖకు వస్తున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా యోగ పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి,ప్రధాన కార్యదర్శుల ఆదేశాల మేరకు జిల్లాలో రాబోయే నెలరోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.యోగాను నిత్యం సాధన చేస్తే ఆసుపత్రులకు వెళ్లవలసిన అవసరం తగ్గుతుందన్నారు.అందరి జీవితాల్లో యోగా భాగమవ్వాలన్నారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి మండలంలో,ప్రతి గ్రామంలో యోగ కార్యక్రమాలు నిర్వహించాలని,వీలైనంత ఎక్కువమందికి అవగాహన కలిగించేందుకు కృషి చేయాలన్నారు.వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పున ప్రారంభించాక జిల్లాలోని అన్ని పాఠశాలలు,కళాశాలల్లో యోగ సాధనపై అవగాహన కలిగించాలన్నారు.అదేవిధంగా రాబోయే నెల రోజులు ఒక ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ తయారు చేసుకొని ప్రతి గ్రామంలో యోగ సాధన చేసేవిధంగా అవగాహన కలిగించాలన్నారు.ఈ సందర్భంగా యోగా గురువు స్వప్న ఆధ్వర్యంలో విద్యార్థులు,వాకర్ క్లబ్ సభ్యులు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ యోగాసనాలు చేశారు.ప్రాణాయామం, నాడీ సాధన,భుజంగాసనం,శలభాసనం తదితర ఆసనాలను విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉత్సాహంగా చేశారు.చివరగా నయాగ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వకృత్వ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలైన చిన్నారులకు జిల్లా కలెక్టర్ మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఓ యతిరాజ్,సెట్నెల్ సీఈవో నాగేశ్వరరావు, కార్యక్రమ నిర్వాహక ప్రతినిధులు విగ్నేష్,విజయ్ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ఘర్ ఏర్పాటుతో

# విద్యుత్ బిల్లు ఆదా చేసుకోండి

◆ విద్యుత్ పొదుపు దేశ ప్రగతికి మలుపు ◆ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి





**అనంతపురం మే 20 నవభూమి** :టి పైకప్పు పై ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకుంటే విద్యుత్ బిల్లులు బాగా తగ్గించుకోవచ్చునని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పుట్టపర్తి లోని సాయి ఆరామ్ లో మంగళవారం సత్యసాయిజిల్లా విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు జిల్లా కలెక్టర్ చేతన్,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఎస్ ఈ సంపత్ కుమార్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం వల్ల ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకుంటే విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా విద్యుత్ బిల్లులు కూడా తగ్గించుకోవచ్చని సూచించారు. విద్యుత్ వినియోగం ఎక్కువ ఉండడం వల్ల ప్రభుత్వానికి విద్యుత్ కొనుగోలు కూడా తప్పనిసరి అయిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుని విద్యుత్తు ఉత్పత్తి చేసుకుంటే అలాంటి వారికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ ఇచ్చే అవకాశం ఉందన్నారు. ఒక కిలో వాల్ ఏర్పాటు చేసుకుంటే 120 యూనిట్లు కు కలిపి ప్రస్తుతం మనకు వస్తున్న విద్యుత్ బిల్లు 1000 అయితే సోలార్ ఏర్పాటు చేసుకున్న తర్వాత 338 రూపాయలు బిల్లు మాత్రమే వస్తుందన్నారు. ఇలా 2 కిలో వాళ్లకు 240 యూనిట్లకు వచ్చే బిల్లు 2000 వస్తే సోలార్ ఏర్పాటు చేసుకున్న తర్వాత 333 బిల్లు మాత్రమే వస్తుందని తెలిపారు. మూడు కిలో వాల్ కు 360 యూనిట్లు అయితే వాటికి వచ్చే విద్యుత్ బిల్లు 2500 వస్తుందన్నారు సోలార్ ఏర్పాటు చేసుకున్న తర్వాత అదే యూనిట్కు 293 బిల్లు మాత్రమే వచ్చే అవకాశం ఉందన్నారు. ఏడాదికి మొత్తం ఆదా 120 యూనిట్లకు 8000 వరకు ,240 యూనిట్లకు 20,000 , 360 యూనిట్లకు 32,400 ఒక్కొక్క వినియోగానికి బిల్లు ఆదా అవుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక కిలోవాల్ కు 120 యూనిట్లకు రూ.30,000 రెండు కిలోవాల్ కు 240 యూనిట్లకు రూ.50,000 3 కిలోవాల్ కు 360 యూనిట్లకు కలిపి రూ. 78 000 ప్రభుత్వ రాయితీ ఇస్తుందని వెల్లడించారు.కరెంట్ వినియోగాన్ని ఆదా చేసినప్పుడే రాష్ట్ర ప్రగతి మరింత అభివృద్ధి చెందే అవకాశం కూడా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పైకప్పు పై సోలార్ గ్రూఫ్ టాప్ ఏర్పాటు తో విద్యుత్ ఉత్పత్తి చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు అందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా ప్రజలు ఇంటిపై సోలార్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తిని చేసుకోవాలని సూచించారు. విద్యుత్ వినియోగం అధికం కావడం వల్ల రాష్ట్ర ఖజానాలో సగభాగం విద్యుత్తు అవసరాలకు నిధులు వెచ్చించాల్సి వస్తోందని వీటిని తగ్గించుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గం సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు తో విద్యుత్ ఉత్పత్తి పెంచుకొని ఇతరులకు వాటిని సరఫరా చేసి డబ్బులు సంపాదించుకోవచ్చని సూచించారు. అవసరమైతే ప్రభుత్వానికి కూడా విద్యుత్తును ప్రజలే సరఫరా చేసే పరిస్థితి భవిష్యత్తులో రానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారులు స్థానిక కూటమి పార్టీ ప్రజాప్రతినిధులు ,కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ బిల్లుల వ్యాపారిపై కేసు నమోదు

**అవుకు-నవభూమి** :నకిలీ బిల్లులు సృష్టించి ప్రభుత్వానికి పన్ను చెల్లించకుండా అక్రమ రవాణా చేసి రూ.లక్షలు సొమ్ము చేసుకున్న మేడం సాయికుమార్ అనే వ్యాపారిపై సోమవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 17వ తేదీన ఆంధ్రజ్యోతిలో అడ్డదారిలో అక్రమ రవాణా కథనం ప్రచురితమైంది. దీంతో నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు పట్టణానికి చెందిన వ్యాపారి సాయి కుమార్ బండారం బట్టబయలైంది. వివరాలివీ..అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలనే దురాశతో వ్యాపారి సాయి కుమార్ కడప జిల్లాలోని కమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ పేరుతో నకిలీ బిల్లులు సృష్టించాడు. ఏకంగా 10 నకిలీ బిల్లులు బయటపడ్డాయి. ఏటా వందల లారీల ధాన్యాన్ని అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. గతంలో మాదిరిగానే ఈసారి జిల్లాలో రైతులు పండించిన వరి, జొన్న, శనగ, మొక్కజొన్న పలురకాల పంటల ధాన్యాలను కొనుగోలు చేసి తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్రాలకు లారీల ద్వార అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మార్కెట్‌కు వడ్లకు 2 శాతం, మిగతా ధాన్యానికి 1 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. నకిలీ బిల్లులతో మార్కెట్ తనిఖీ కేంద్రాల వద్ద ఎలాంటి పన్ను చెల్లించకుండ లారీల ద్వార ధాన్యాన్ని అక్రమంగా తరలిస్తూ లక్షలు సొమ్ము ఆర్జిస్తూ వచ్చాడు. గత కొద్ది రోజుల క్రితం కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీలో తరలిస్తుండగా బేతంచర్ల మార్కెట్ తనిఖీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ జగదీష్ నకిలీ బిల్లుల బాగోతాన్ని గుర్తించి జేడీ దృష్టికి తీసుకెళ్లాడు. జిల్లా చెక్‌పోస్టుల్లోని రికార్డులను తనిఖీ చేయగా బేతంచర్ల చెక్‌పోస్టు నుంచి నకిలీ బిల్లులతో పలుమార్లు అక్రమ రవాణా జరిగినట్లు గుర్తించారు. డోన్‌కు చెందిన లారీ యజమాని ఇచ్చిన సమాచారంతో అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తి సాయికుమార్‌గా గుర్తించారు. ల

# ఘనంగా టిడిపి యువ నేత బొర్రా చందు జన్మదిన వేడుకలు

**జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి**



**దెందులూరు మే 20 నవభూమి** :తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు యువతే బాగా పనిచేసే పార్టీ అధికారంలోకి రావడానికి విశేషమైన కృషి చేశారని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి అన్నారు. మంగళవారం దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నేత సబ్ స్టేషన్ లో పనిచేసే షిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తున్న బొర్రా చందు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా ఇరువురు శాసనసభ్యుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి లు కేక్ కట్ చేసి బొర్రా చందుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తాత సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కమ్మ శివరామకృష్ణ, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జమున వేడుకల్లో పాల్గొన్నారు

# దెందులూరులో అంగన్వాడీ కేంద్రంలో కిశోర వికాసం కార్యక్రమంలో పాల్గొన్న ఏసీడీపీఓ రాజశేఖర్












**దెందులూరు మే 20 నవభూమి** :అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటుగా గర్భిణీ బాలింతలకు మంచి పాలు గుడ్డు పూర్తిస్థాయి పౌష్టికాహారం అందిస్తున్నామని వేసవి సెలవుల్లో కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని కిషోర్ వికాస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నామని పెదపాడు ప్రాజెక్టు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏసీ డిపిఓ రాజశేఖర్ అన్నారు, మంగళవారం దెందులూరు అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి దెందులూరు సెక్టార్ సూపర్వైజర్ చిట్టమ్మ ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు కిషోర్ వికాస్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పెదపాడు గ్రంథాలయంలో విద్యార్థులకు శిక్షణ తరగతులు



**దెందులూరు మే 20 నవభూమి** :పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ది:20/05/2025 మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ శ్రీ అట్లూరి సతీష్ కుమార్ గారిచే డీ.కే చదువుల బాబు రచించిన"మాయ విసనకర్ర"అనే పుస్తకం నుండి"నిజాయితీమార్పు" అనే నీతి కథను విద్యార్థులచే చదివించడం, కథలు చెప్పించడం, పుస్తక సమీక్ష చేయించడం జరిగినది. అనంతరం రిసోర్స్ పర్సన్ శ్రీ పూడి రవికుమార్ గారిచే"సర్దార్ వల్లభాయ్ పటేల్"గారి జీవిత చరిత్రను విపులంగా తెలియపరచి ఈయన ది: 31/10/1875న గుజరాత్ లోని నాడియర్ లో జన్మించినారు.ఈయన ప్రముఖ స్వాతంత్ర యోధుడుగానే కాకుండా స్వాతంత్రం అనంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరు పొందారు.రాజ్యాంగ రచన లో అతి ముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్ గా వ్యవహరించారు. స్వాతంత్రం అనంతరం జవహర్లాల్ నెహ్రూ గారి నేతృత్వంలో కేంద్ర మంత్రిమండలిలో హోం శాఖ మంత్రి గాను,భారత ఉప ప్రధానమంత్రి గాను బాధ్యతలను నిర్వహించాడు. అని తెలియజేసినారు. అనంతరం బాల,బాలికలతో ఇండోర్ గేమ్స్ "క్యారమ్స్, చెస్" ఆటలు నేర్పించి ఆడించడం జరిగినది.ఈ కార్యక్రమమునకు 10 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనినారు. ఈ కార్యక్రమం అంతయు గ్రంథాలయ అధికారి శ్రీ దుగ్గిపోగు జాన్ బాబు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టడం జరిగినది అని తెలియజేశారు.



# స్థలాలకు ఎన్‌వోసీలు ఇప్పించండి

**రాజమహేంద్రవరం-(నవభూమి):**రాజమహేంద్రవరం భాస్కర్‌నగర్‌కు చెందిన లేఅవుట్‌లో స్థలాలు కొనుగోలు చేసిన కొందరు వాటికి ఎన్‌వోసీలు ఇవ్వాలని కోరుతూ కార్పొరేషన్ కమిషనర్ కేతన్ గార్గ్‌కు అర్జిపెట్టుకున్నారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో స్థల యజమానులు బి.జార్జిఆంటోని, పచ్చిపాల పుత్రయ్య కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆంటోని మాట్లాడుతూ తాను ఎస్‌బీఐ రిటైర్డ్ ఉద్యోగినని, పదవి విరమణ సమయంలో వచ్చిన సొమ్ముతో భాస్కర్‌నగర్‌లో సర్వేనెంబరు 121/1లో 112 గజాల స్థలాన్ని కొనుగోలు చేశానన్నారు. దాంట్లో గృహ నిర్మాణం కోసం లిక్విడేటర్ ద్వారాడివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసరుకు అర్జీ పెట్టగా దీనిపై సబ్ రిజిస్ట్రార్ నుంచి సమాచారం అందవలసివుందని చెప్పి మమ్మల్ని కూడా వార్కి అర్జీ పెట్టమని చెప్పారు. ఈసీ కోరగా దాని రికార్డు బ్రిటిల్ అయిపోయిందని ఇచ్చారన్నారు. ఈ విషయంలో లిక్విడేటర్‌ను సంప్రదించగా తమ నెంబరుతో వేరే అనధికార నెంబరు 2207తో లింక్ అయ్యి ఉందని అని చెప్పి దీనిపై చర్య తీసుకోకుండా మమ్ములనే వేదనకు గురిచేసి హైకోర్టుకి వెళ్ళమని సలహా ఇస్తున్నారన్నారు. తనకు ఎన్‌వోసీ ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. అదే లేఅవుట్‌కు చెందిన పచ్చిపాల పుత్రయ్య కూడా కమిషనర్‌కు అర్జీ పెట్టుకున్నారు.



భాస్కర్‌నగర్‌లో దొంగలు కొందరు చేసిన పనికి కష్టపడి కొనుగోలు చేసిన తమ భూములకు ఎన్‌వోసీలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## మంగళవారం భక్తులతో కిటకిటలాడిన అభయ ఆంజనేయ స్వామి ఆలయం

### స్వామి వారి దర్శించుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్





**దెందులూరు మే 20 నవభూమి:** దెందులూరు నియోజ కవర్గం పెదపాడు మండలం అప్పన్న వీడు గ్రామ పరిధిలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి 24వ వార్షికోత్సవ హనుమజ్జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహిస్తున్నారు.దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వామి వారి ని దర్శించుకున్నారు.శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి కార్యనిర్వాహక అధికారి ఈవో పితాని తారకేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వామివారికి ప్రత్యేక పూజలు తమలపాకు అర్చన నిర్వహించారు. సోమవారం సుప్రభాత సేవ అర్చన దాతల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం 1008 చామంతుల పూలతో ప్రత్యేక పూజలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కోదండ రామాంజనేయ భజన సమాజం బిల్లనపల్లి మరియు రామాంజనేయ భజన సమాజం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం సాయి కృష్ణ కోలాట బృందం వారిచే కోలాటం నిర్వహించారు. సాయంత్రం వెండి బంగారు పుష్పములతో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నక్షత్ర హారతిని ఇచ్చారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థాన ఆవరణలో రాత్రి అనిల్ కుమార్ డాన్స్ ఇన్స్టిట్యూట్ వారిచే డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం నవీన ఆర్కెస్ట్రా వారిచే మ్యూజికల్ నైట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు నిత్య ప్రసాదం సరఫరా ఆలయ కార్యనిర్వాహ కార్యదర్శి పితాని తారకేశ్వరరావు శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు మరియు ఆలయ కమిటీ పరివేక్షణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

## టిడిపి కార్యకర్త వెంకటేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలింపు

### సొంత ఖర్చులతో వైద్య చికిత్సలు అందించేలా ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవ



**అనంతపురం మే 20 నవభూమి :**అనంతపురం నగరంలోని కమ్మ భవన్ లో జరిగిన అర్బన్ నియోజకవర్గ మినీ మహానాడులో ఆత్మహత్యాయత్నం చేసిన టిడిపి కార్యకర్త వెంకటేష్ ను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పరామర్శించారు. మంగళవారం మధ్యాహ్నం మహానాడు జరుగుతుండగా ఎస్సీ సెల్ విభాగానికి చెందిన వెంకటేష్ క్షణికావేశంలో విష ద్రావకం తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. వెంటనే ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవ తీసుకుని ఆయన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్సలు అనంతరం సవేరా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మహానాడు కార్యక్రమం పూర్తి అయిన తర్వాత ప్రభుత్వాసుపత్రికి, అలాగే సవేరా ఆసుపత్రికి వెళ్లి వెంకటేష్ ను పరామర్శించారు. ఎందుకు ఈ సంఘటన జరిగిందన్న వివరాలు ఆరా తీశారు. అలాగే వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి గురించి కూడా వైద్యులునడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నప్పటికీ మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. వెంకటేష్ భార్యను ఆయన ఓదార్చారు. ఆందోళన చెందవద్దని పూర్తి వైద్య ఖర్చులు తానే భరిస్తానని వెంకటేష్ ఆరోగ్యంగా వచ్చిన తర్వాత అన్ని అంశాలు మాట్లాడుదామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## ఘనంగా ముగిసిన నంగవరం మల్లమ్మ జాతర ఉత్సవాలు

**ఉప్పలగుప్తం(నవభూమి):**నంగవరం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ మల్లమ్మ తల్లి అమ్మవారి తీర్థం ఘనంగా జరిగింది 13 తేదీ నుండి 20 వరకు వారం రోజులు జరిగింది 20 వ తేదీ తీర్థం రోజు ఉదయం నుంచి భక్తులు కోళ్ళ,మేకపోతులతో మొక్కులు తీర్చుకున్నారు ఉదయం 11 గంటల నుండి గుడి వద్ద అభిరుచి స్వీట్స్ కాకినాడ వారు మందపల్లి పల్లమరాజు గనికమ్మ దంపతులచే భారీ అన్న సమారాధన జరిపించినారు ఈ అన్న సమారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించారు గ్రామంలో ఆడబడుచులు చీరలు,గాజులతో మొక్కలు తీర్చుకున్నారు మాజీ జెడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ , ఉప్పలగుప్తం ఎస్సై రాజేష్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమం ఇంత వైభవంగా జరగడానికి కారణమైన కమిటీ కుర్రాళ్ళు కు అభినందనలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ గుర్లింక చిన్నా, గుర్లింక వెంకన్నబాబు, మందపల్లి వీరబాబు, గుర్లింక బుల్లిరాజా, గుర్లింక వీరన్న,కామిరెడ్డి నారాయణ రావు, దొడ్డిపట్ల దుర్గారావు, దొడ్డిపట్ల వీరసాయి, కామిశెట్టి యోగి, కామిరెడ్డి రాంబాబు, నార్ని ఈశ్వర్రావు, కామిరెడ్డి నాగేశ్వరావు, గునుబోలు శ్రీను, సలాది సాయిరాం, కామిరెడ్డి నాగేశ్వర్రావు గుర్లింక ఏసు రాజు,జిన్నూరి మోహన్, పోలిశెట్టి సత్తిబాబు, మొదలైనవారు పాల్గొన్నారు.






### రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలలో అలసత్వం వహిస్తే..

# కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవు

◆ ట్యాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించండి ◆ నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్





**నెల్లూరు,మే 20,(నవభూమి)::**నెల్లూరునగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించేందుకు, నగర వ్యాప్తంగా అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవసరమైన నిధులను పన్నుల ద్వారా సేకరించిన మొత్తాలనుంచే కేటాయించగలమని, కావున టాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని కమిషనర్ వై.ఓ నందన్ రెవెన్యూ అధికారులు,వార్డ్ అడ్మిన్ కార్యదర్శులకు సూచించారు. రెవెన్యూశాఖ వారాంతపు సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు ప్రతి అడ్మిన్ కార్యదర్శి సచివాలయ ఇతర కార్యదర్శులను సమన్వయం చేసుకుని ఇంటింటి ట్యాక్స్ రివిజన్ సర్వే నిర్వహించాలని సూచించారు.సర్వే ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని అదనంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ల నియామకం చేపట్టామని తెలిపారు.అడ్మిన్ కార్యదర్శులు ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించి పన్నుల సవరణల సర్వేను పూర్తి చేయాలని, రెవెన్యూ వసూళ్లను గత ఆర్థిక సంవత్సరం కన్నా అదనంగా 2 శాతం డిమాండ్ పెంచాలని సూచించారు.సచివాలయాల మేరకు నిర్దేశించిన సర్వే రివిజన్ లక్ష్యాలను అడ్మిన్ కార్యదర్శుల ద్వారా పూర్తి చేయించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.సర్వే రివిజన్ వంద శాతం పూర్తయ్యేందుకు వీలుగా అడ్మిన్ కార్యదర్శులకు సచివాలయాల వారీగా బదిలీలను చేపట్టనున్నామని కమిషనర్ తెలిపారు.రెవెన్యూ వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారు,విధులలో మెరుగైన పనితీరు కనబరచని వారు, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలలో అలసత్వం వహించిన కార్యదర్శులపై శాఖా పరమైన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు,వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ఉక్కుపాదం మోపాలి

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై అధికారులు ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఇసుక అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఎన్ఫోర్స్మెంట్ కార్యకలాపాలు మరింత పెరగాలి, ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఇసుక రేవుల వద్ద అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు లేని వాహనాలు రేవు నుంచి బయటకు వెళ్లరాదన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జూన్ నెల నుంచి ఇసుక తవ్వకాల నిషేధం అమలులోకి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో రేవు నుంచి వాహనాలు వెళ్లే రహదారులను తొలగించాలని ఆదేశించారు. అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలను సీజ్ చేసి, కేసు నమోదు చేయాలన్నారు. ఆ వాహనాలను వెంటనే విడిచిపెట్టకుండా భారీగా జరిమానాలు విధించాలన్నారు. మరోసారి అక్రమ తవ్వకాలు, రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 2021 నుంచి 2024 సంవత్సరం వరకు ఇసుక అక్రమ తవ్వకాలు జరిగినట్లు ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఏపీసాక్ నివేదిక ఆధారంగా జెపి వెంచర్స్ ఏజెన్సీకి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ప్రజల అవసరాల మేరకు ఇసుక రేవును నూతనంగా గుర్తించామని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. జువ్వలపాలెం-2 ఇసుక రేవులో ఇసుక లభ్యత ఉందన్నారు. ఇక్కడ ఇసుక వినియోగం కొరకు జిల్లాస్థాయి కమిటీ తీర్మానించి ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నట్లు ప్రకటించారు. జువ్వలపాలెం-2 రేవులో 24.9 హెక్టార్లలో ఇసుక లభ్యత అందుబాటులో ఉందన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చేవరకు ఇసుక అక్రమ తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం భట్టిప్రోలు ఇసుక రేవులో 12 వేల మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యత ఉందన్నారు. అలాగే గాజుర్లంక ఇసుక రేవులో 19వేల మెట్రిక్ టన్నుల లభ్యత ఉందన్నారు. ప్రజల అవసరాల కొరకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా మైన్స్ ఏడి రాజేష్, డిటిఓ పరంధామ రెడ్డి, కాలుష్య నియంత్రణ బోర్డు అధికారి రాఘవేంద్రరావు, బాపట్ల, రేపల్లె ఆర్డీవోలు పి.గ్లోరియా, రామలక్ష్మి, పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

◆ పుట్టపర్తి మున్సిపాలిటీలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె




**అనంత పురం మే 20 నవభూమి :**శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించేందుకు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు వేయడం జరిగిందని ఎమ్మెల్యే సింధూర రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి పట్టణంలోని గోపురం మెయిన్ రోడ్ లో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల్లో ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందులో భాగంగానే పట్టణ కేంద్రంలో, ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కాలంలో 90 శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. కుట్టు మిషన్ శిక్షణ పూర్తి అయితే కుటుంబ పోషన జరగడానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో ఉదయం కొంతమంది, మధ్యాహ్నం కొంతమంది. శిక్షణ పొందవచ్చున్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం పుట్టపర్తి రూరల్ , అర్బన్ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి, పెడబల్లి, గ్రామాలలో ఏర్పాటు చేసిన జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జాతర మహోత్సవంలో భాగంగా ఆయా గ్రామాలలో పర్యటించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సారథంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని. కూటమి ప్రభుత్వంపై ఉష వైసిపి దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని. త్వరలోనే తల్లికి వందనం మహిళలకు ఉచిత బస్సు రైతన్నలకు అన్నదాత సుఖీభవ హామీలను అమలు చేస్తామని. ఇది మహిళ సంక్షేమ ప్రభుత్వమని మహిళల అభ్యున్నతకు వారి పురోగతికి పాటుపడే ఏకైక ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కూటమి ప్రభుత్వమేనని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తో పాటు ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ పావన్, రవి నాయక్, సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ బెస్త చలపతి, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, రూరల్ కన్వీనర్ విజయ్ కుమార్,టిడిపి నాయకులు శ్రీరామ్ రెడ్డి, శ్రీరామ్ నాయక్, బొమ్మయ్య, మహేష్, శ్రీనివాసులు, ఉమాపతి, శ్రీరాములు, రాజప్ప,తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎవ్వరూ మాట్లాడొద్దు.. లిక్కర్ స్కాంపై సీఎం ఆర్డర్స్

**అమరావతి-(నవభూమి):** ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈరోజు (మంగళవారం) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించడంతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశంపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది. మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని... వాళ్ళ పని వాళ్ళని చూసుకోనివ్వాలన్నారు. మద్యం కుంభకోణంపై మాట్లాడితే ఇంకో రకంగా ఉంటుందని... అందుకని దర్యాప్తు సంస్థలకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని సూచించారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సీఎం స్పష్టం చేశారు.వచ్చే కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఈ వాహనాల ద్వారా బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని పలువురు మంత్రులు.. సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుంది అనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది.పొగాకు రైతుల సమస్యపైపొగాకు రైతుల సమస్యపై బ్లాక్ బర్లీ పొగాకుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ధరల నిర్ణయక కమిటీలో కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవి, నిమ్మల రామానాయుడును సీఎం చేర్చారు. ప్రధానితో లోకేష్ భేటీ బాగా జరిగిందని ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శ్రీశైలంకు రద్దీ బాగా పెరిగిందని... ఆదాయంలో రెండవ స్థానంలో ఉందన్నారు. శ్రీశైలం ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేయాలని సీఎం తెలిపారు. అటవీ శాఖ అధికారులతో కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. టెంపుల్ టూరిజాన్ని కూడా డెవలప్ చేయాలని కేబినెట్ సమావేశంలో సీఎం వెల్లడించారు.జూన్‌లోనే తల్లికి వందనం రెవెన్యూ సమస్యలపై కూడా కేబినెట్‌లో ప్రస్తావించారు సీఎం. రెవెన్యూ సమస్యలు చాలా పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి అనేది మూడు నెలలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తల్లికి వందనం జూన్ నెలలో ఇవ్వాలని నిర్ణయించారు. స్కూల్ పున:ప్రారంభం అయ్యే రోజుకు ఇచ్చేయాలని స్పష్టం చేశారు. అలాగే గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించి మంత్రులను సీఎం ఆసిక్తర ప్రశ్న వేశారు.

## డిఈఐసీ సందర్శించిన అదనపు ఆరోగ్య కుటుంబ సంక్షేమ సంచాలకులు పిల్లలకు అందుతున్న సేవలు అభివృద్ధిపై దృష్టి



**ఆనంతపురం, మే 20 నవభూమి :**రా ష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమం పరిధిలో పనిచేస్తున్న డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ఆనంతపురంలో ఈరోజు డా.కె.వి.యన్.యస్. అనిల్ కుమార్ గారు, అదనపు సంచాలకులు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సందర్శించారు.ఈ సందర్శన సందర్భంగా వారు డి ఈ ఐ సీ లో అందుతున్న సేవలను, చికిత్సా గదులు, థెరపీ యూనిట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశమై, పిల్లలకు అందుతున్న సేవల నాణ్యతపై హర్షం వ్యక్తం చేశారు. మరింత మెరుగైన సేవల కోసం పలు సూచనలు చేశారు.సందర్శనలో గుర్తించబడిన ముఖ్యమైన అంశాలు:అభివృద్ధిలోపాలున్న పిల్లలకు తోడ్పాటు కలిగించేలా సెన్సరీ గార్డెన్ ఏర్పాటు.సి సి టి వి కెమెరాల ఏర్పాటు ద్వారా భద్రతా పరిరక్షణపిల్లలకు అనుకూలమైన గోడల పెయింటింగ్ (వర్ణవర్ధక బొమ్మలతో)ముఖ్య గదుల్లో ఎయిర్ కండీషనర్ల ఏర్పాటు:ఆర్ఓపీ-కంటి దోష నివారణ స్క్రీనింగ్ కొరకు)అడియాల జిస్ట్ పరీక్షల కోసం)తక్షణ ప్లంబింగ్ మరమ్మత్తులు, కిటికీలు మరియు తలుపుల మరమ్మత్తు చేయాలని సూచించారు.దూర ప్రాంతాల నుండి వచ్చే పిల్లల కోసం శెల్టర్ / వేటింగ్ గదుల కేటాయించాలని సూచించారు.ఈ సందర్శన సందర్భంగా ఆర్ బి ఎస్ కె జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. జి. నారాయణ స్వామి. అటెండర్, స్వీపర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ అవసరమందని తెలియజేయగా నియామకం కొరకు ఫైల్ పంపాలన్నారు .ఈ సందర్శనతో డి ఈ ఐ సీ సేవల ప్రమాణాలు మరింత మెరుగవుతూ, జిల్లా లోని ప్రత్యేక అవసరాల గల చిన్నారులకు మరింత ప్రోత్సాహకరమైన వాతావరణం ఏర్పడుతుందని డాక్టర్ ఈ బి దేవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియజేశారు.కార్యక్రమ ముగింపులో జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్, డి పి యంఓ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిపి నోడల్ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్ ,ప్రోగ్రాం మేనేజర్ శ్రీమతి రజిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి




**అనంత పురం మే 20 నవభూమి :**నేడు తాడేపల్లి లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న, మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తో పాటు రామగిరి,మండల స్థానిక ప్రజాప్రతినిధులు, మండల వైసీపీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము కౌన్సిల్ హాల్ నందు మంగళవారం సాయంత్రం పట్టణంలోని స్వయం సహాయక మహిళలతో మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఎంఎస్ఎం ఈ రుణాలు యొక్క పురోగతి,ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారి గృహాలకు విద్యుత్ కు ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో గౌరవ కేంద్ర ప్రభుత్వం అందించే సోలార్ ప్యానల్ ను అమర్చుకునే విధంగా ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు.

## ఆరికట్ల జనార్ధన్ నాయుడికి ఘన సన్మానం

### అల్లంపాడు బూత్ కన్వీనర్ ఖాజా హుస్సేన్



**మర్రిపాడు (నవభూమి):**రాష్ట్ర ధర్మదాయ దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి సారథ్యంలో ఆత్మకూర్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఎంపికైన సందర్భంగా మండల కేంద్రమైన మర్రిపాడు ఆయన నివాసంలో అల్లంపాడు బూత్ కన్వీనర్ షేక్ ఖాజా హుస్సేన్, గ్రామ కమిటీ నెంబర్ ఎస్కే ఖాజా రంతుల్లా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా బూత్ కన్వీనర్ షేక్ కాజా హుస్సేన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు మర్రిపాడు సారధ్య బాధ్యతలను భుజానికి ఎత్తుకొని మనోధైర్యం నింపి క్రమశిక్షణగా నాయకుడిగా మండలంలో గుర్తింపు పొందాడు ఈయన కష్టం తగ్గ ఫలితం ఇవ్వాలని ఆనం దృష్టిలో పెట్టుకొని ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు అల్లం పాడు గ్రామ తరఫునుంచి శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలుపుతున్న ఈ కార్యక్రమంలో అల్లం పాడు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం




**కర్నూలు–నవభూమి:**రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో సమస్యలు తలెత్తుతున్నాయి. గత నెల 19వ తేదీన స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో పూర్తి స్థాయిలో సేవలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. అత్యాధునిక భవనాలు, యంత్రాలు ఉన్న ఇక్కడ సిబ్బంది కొరత మాత్రం వేధిస్తుంది. సోమవారం క్యాన్సర్ హాస్పిటల్‌లో ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరా యం ఏర్పడింది. దీంతో ఉదయం ఏపీఎంఎస్ఐడీసీ ఎలక్ట్రికల్ ఇంజనీర్లు, కర్నూలు జీజీహెచ్ ఎలక్ట్రీషియన్లు మరమ్మ తులు చేపట్టారు. రూ.120 కోట్లతో అత్యాధునికంగా నిర్మించిన స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌కు విద్యుత్ సమస్య తలెత్తితే మరమ్మ తులు చేసే ఎలక్ట్రీషియన్లకు కూడా నియమించలేదు. ఇంత పెద్ద హాస్పిటల్‌కు డైరెక్టర్‌గా ఉన్న అధికారికి పూర్తి స్థాయిలో అధికా రాలు బదలాయించలేదు. విద్యుత్ సరఫరాలో అంత రాయం కలిగితే డైరెక్టర్‌కు సొంతంగా డీజిల్ కొని జనరేటర్‌కు వేయించే అధికారం లేకపోవడం విశేషం. విద్యుత్ సరఫరా లేకపోవడంతో జనరేటర్ డిజిల్ కోసం కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను 300 లీటర్ల డీజిల్ కోసం క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ అధికారులు అడగాల్సి వచ్చింది. నెల క్రితం వైద్యఆరోగ్య శాఖ మంత్రి ప్రారం భించిన క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో అప్పుడే విద్యుత్ హెచ్‌టీ వైర్లు అప్పుడే తెగిపోవడంపై రోగులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా వైద్య విద్య ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించి వర్షాకాలంలో క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేందుకు ఎలక్ట్రీషియన్ల నియమకాలు చేపట్టాలని రోగులు కోరుతున్నారు.

## విధేయతకే పట్టం కట్టిన ఆనం

### వ్యవసాయ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా: ఆత్మకూర్ మార్కెటింగ్ చైర్మన్ అరికట్ల జనార్దన్ నాయుడు

**మర్రిపాడు (నవభూమి):**రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సారధ్యంలో ఆత్మకుర్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా అరికట్ల జనార్దన్ నాయుడు నేను ఎన్నికైనందుకు ఆనం రామనారాయణ రెడ్డి ఎల్లవేళలా రుణపడి ఉంటానని మీడియా సమక్షంలో ఆయనకి కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా మర్రిపాడు లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఒకే పార్టీలో ఉంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్ని అవమానాలు కష్టాలు వచ్చినా ఎదుర్కొంటూ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తూ పనిచేశాను ఈ అడుగుజాడల్లోనే వ్యవసాయ కమిటీ చైర్మన్ బాధ్యతలు నాకు అప్పగించినందుకు ప్రతి ఒక్క రైతుకి అందుబాటులో ఉండి వాళ్ళ కష్టాలు పాలుపంచుకొని రైతులలో నేను ఒకటవుతానని తెలియజేశారు.

## పార్టీని నమ్ముకున్న దానికి ఫలితం ఇచ్చిన అధిష్టానం

### మీ వెంటనే ఉంటాం.. మీ అడుగుజాడల్లో నడుస్తాం

### ఖాదర్ పూర్ దళితవాడ టిడిపి నాయకులు తుడు మురళి, కన్నెమారకాల ప్రసాద్



**మర్రిపాడు (నవభూమి ) :**పార్టీ పట్ల అంకితభావం అధినేత చంద్రబాబునాయుడుమాటను జవదాటని నైజం. అన్నింటికి మించి తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో వున్నప్పుడు మర్రిపాడు సారద్య బాధ్యతలను భుజానికెత్తుకుని కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపి, క్రమశిక్షణగల నాయకుడిగా మండలంలో గుర్తింపు పొందిన ఆరికట్ల జనార్దన్ నాయుడు ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆశీస్సులతో అరికట్ల.జనార్దన్ నాయుడు ను టీడీపీ అధిష్ఠానం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎన్నికైన సందర్భంగా మర్రిపాడు ఆయన నివాసంలో ఖాదర్ పూర్ దళితవాడ టిడిపి యువ నాయకులు తుడుంమురళి కన్నెమరకల ప్రసాదు,శ్రీను (ఘటం)జయరాజు దొడ్డవరపు సునీల్ కుమార్, వెంకటరావు ఉక్కాల రవి,జక్కల ఓబులేసు ఎనిపిలా ఓం ప్రకాష్ శాలువా కప్పి పూలమా వేసి ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సముచితరీతిలో సత్కరించింది. తెలుగుదేశం పార్టీలో ఒక సాధారణ కార్యకర్త నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం మండల అధ్యక్షుడి గా వున్న ఆయనకు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. ఈ విషయం పై మండల వ్యాప్తంగా టీడీపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి ఈ కార్యక్రమంలో ఖాదర్ పూర్ దళితవాడ టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇర్లపాడు గ్రామంలో టిడిపి సభ్యత కార్డులు జోరుగా పంపిణీ

### కార్యకర్తలకు టిడిపి సభ్యత కార్డులు కొండంత అండ

### ఇర్లపాడు ఆనం వీర అభిమాని దుద్దుగుంట శ్రీనివాసరెడ్డి



**మర్రిపాడు (నవభూమి) :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ధర్మదాయ దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూర్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్దన్ నాయుడు సమక్షంలో ఇర్లపాడు గ్రామం ఆనం వీర అభిమాని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలకు సభ్యత కార్డులు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలోనే కాదు దేశంలో ఎక్కడ కూడా టిడిపి కార్యకర్తలకు సభ్యత కార్డులు ఏ ముఖ్యమంత్రి ఇవ్వలేదని కానీ మన నాయకుడు అమరావతి సృష్టికర్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడికి దక్కుతుందని ఆయన అన్నారు అంతేకాకుండా టిడిపి కార్యకర్తలకు అండగా ఉండాలని ఒక మంచి ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చినందుకు మా గ్రామం తరపు నుండి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా మండల పరిధిలోని సాగునీరు లేక పక్క రాష్ట్రాలకు వలసలు పోతున్నారని ఈ వలసలకి అడ్డుకట్ట వేయాలంటే సోమశిల హై లెవెల్ కెనాల్ ఆగిపోయిన పనులు ఆనం చొరవ తీసుకొని పునః ప్రారంభించి మనం సాగునీరు ఇవ్వగలిగితే కొంతమేరైనా వలసలకి అంటుకట్ట వేయించని ఈ సందర్భంగా కొన్ని ఆడారు ఈ కార్యక్రమంలో ఇర్లపాడు టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరనున్న పేదల సొంతింటి కల

**చిత్తూరు–(నవభూమి) :**కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి జిల్లాలో 42,347 మంది తనకు సొంతంగా స్థలముందని, కొత్తగా పక్కా గృహాన్ని మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 22,534, అంటే 53.21 శాతం దరఖాస్తుల్ని తహసీల్దార్ ఆధ్వర్యంలో ఆమోదించారు. ఇంటి నిర్మాణం కోసం ఆయా స్థలాలకు అనుమతులిచ్చారు. ఇంకా 19,813 దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. ఆమోదించిన దరఖాస్తులను హౌసింగ్ అధికారులు కేంద్ర ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేస్తున్నారు. అక్కడి నుంచి అప్రూవల్ వచ్చాక నిర్మాణాలు ప్రారంభించుకోవచ్చు. నిర్మాణ వ్యయం భారీగా పెంపు గతంలో పీఎం ఆవాస్ యోజన 1.0 అమలైతే.. తాజాగా 2.0ను అమలు చేస్తున్నారు. ఇందులో కేంద్రం తన వాటాను రూ.1.50 లక్షల నుంచి రూ.2.35 లక్షల వరకు పెంచుతున్నట్లు పేర్కొంది. అలాగే.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.లక్ష వాటా వేస్తున్నట్లు సీఎం చంద్రబాబు కూడా ప్రకటించారు. ఈ ప్రకటనలు ఉత్తర్వుల రూపంలో అమల్లోకి వస్తే ఒక్కో లబ్ధిదారుడికి రూ.3.35 లక్షల వరకు సాయం చేకూరుతుంది.

# డ్రైనేజిల్లో మరమ్మతులు వేగంగా పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



**బాపట్ల – నవభూమి :** బాపట్ల జిల్లాలో నీటిపారుదల శాఖ , డ్రైనేజి శాఖలు నిర్వహించే మరమ్మత్తుల పనులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి , బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తొలుత జిల్లెలమూడి గ్రామంలోని నల్లమడ వాగులో కోతకు గురైన కరకట్ట ప్రాంతాన్ని వారు సందర్శించారు. నల్లమడ వాగులో పేరుకుపోయిన మట్టిని తొలగించాలని,వాగు విస్తీర్ణం పెంచాలని ఆయన అధికారులకు సూచించారు. నల్లమడ వాగు విస్తీర్ణతకు కావలసిన భూమి కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని బాపట్ల, రెవెన్యూ డివిజన్ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల జిల్లాకు నీటి సరఫరా చేసే పి టి ఛానల్ ను వారు తనిఖీ చేశారు. ఛానల్ నుండి నీటి సరఫరా నిలువుదల చేయడం వలన ఛానల్లోని ఇసుక మెటలను తొలగించాలని ఆయన అధికారులకు తెలిపారు. బాపట్ల కు చెందిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లోని పూడికలను తొలగించి, ట్యాంక్ యొక్క విస్తీర్ణాన్ని పెంచి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలన్నారు.దానికి సంబంధించి ప్రతిపాదన తయారు చేయాలని నీటిపారుదల శాఖ ఎస్.ఈ కి జిల్లా కలెక్టర్ సూచించారు. బాపట్లకు సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నుండి నీటి సరఫరాను 35 రోజులు నుండి 60 రోజులకు పెంచాలన్నారు. తదుపరి నరసాయపాలెంలోని చెరుకూరు ట్యాంక్ చానల్లోని గుర్రపుటెక్క, తూటుకాడ తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ , బాపట్ల శాసనసభ్యులు ప్రారంభించారు. నర్సాయపాలెం పంచాయితీ ప్రజలు వారి పంచాయితీలోని సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీలో చెత్త సేకరణ విషయమై వారు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నర్సాయపాలెం పంచాయతీ సెక్రెటరీ రాజును జిల్లా కలెక్టర్ చెత్త సేకరణ విషయమై ప్రశ్నించారు. ప్రతి ఇంటిలో తడి చెత్త,పొడి చెత్తను వేరు చేసి చెత్తను సేకరించాలని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ లో పడవేయాలని, ఎక్కడపడితే అక్కడ పడవేసినట్లయితే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఇంట్లోనే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి అందించుటకు గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సేకరించిన చెత్తను సమాధుల్లో పడవేయటకు గల కారణాలపై పంచాయతీ సెక్రెటరీని ఆయన ఆరా తీశారు. పంచాయతీకి ఎస్ డబ్ల్యూ పిసి ల్యాండ్ కొరకు జిల్లా రెవెన్యూ అధికారికి ప్రతిపాదన పంపాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ సెక్రటరీకి సూచించారు. తదుపరి జిల్లా కలెక్టర్ , బాపట్ల శాసనసభ్యులు నల్లమడ వాగు లాకులను పరిశీలించారు. నల్లమడ వాగు లాకుల గురించిన వివరాలను నీటిపారుల శాఖ ఎస్.ఈ ని అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు అక్కడ మొక్కలు నాటారు. నీటిపారుదల శాఖ , డ్రైనేజీ శాఖలో మంజూరైన పనులన్నింటినీ ఏకకాలంలో యుద్ధ ప్రాతిపదికన నిర్దేశించిన కాలంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నీటిపారుదల శాఖ ఎస్.ఈ వెంకటరత్నం, డ్రైనేజీ శాఖ ఈ. ఈ మురళీకృష్ణ, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బాపట్ల తహసీల్దార్ సలీమా, నీటిపారుదల శాఖ , డ్రైనేజీ శాఖలకు చెందిన డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

### యోగాంధ్ర- 2025' కార్యక్రమాల్లో

# అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలి

◆ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, యోగా సాధకులు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్ పిలుపు



**అనంతపురం, మే 20 నవభూమి :**'యోగాంధ్ర– 2025' కార్యక్రమాల్లో అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని, జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, యోగా సాధకులు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని "యోగాంధ్ర క్యాంపెయిన్ – 2025" మరియు పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, జిల్లా యంత్రాంగం తీసుకునే చర్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పాత్రికేయులతో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు "యోగా మంత్" గా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల రోజులు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా ప్రాక్టీస్ జరగాలన్నారు. ఇందుకోసం ప్రైవేటు వ్యక్తులు, శిక్షకులు, యోగా అసోసియేషన్లు, నిపుణులను భాగస్వాములను చేయాలని అధికారులను ఆదేశించారు. "'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' ను ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్‌గా ప్రభుత్వం తీసుకున్నదని, అందువల్ల జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభ సూచకంగా అనంతపురం పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో బుధవారం ఉదయం 7.20 గంటలకు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. జూన్ 21వ తేదీన విశాఖ పట్టణంతో సహా జిల్లాకేంద్రం, మండల, గ్రామాల్లో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. యోగా చేయడం వల్ల కలిగే లాభాలు అందరికీ తెలుసునని, దాన్ని తమ నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాల్సి ఉందన్నారు. తద్వారా అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేందుకు వీలుంటుందన్నారు. ఇదే నినాదాన్ని సైతం స్వచాంధ్ర విజన్– 20047 లో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి హ్యాపీ, హెల్తి, వెల్తి సిటిజెన్ లుగా ఉండాలని పేర్కొన్నారన్నారు. యోగాంధ్ర– 2025 కు సంబంధించి రోజువారి కార్యక్రమాల వివరాలను కూడా అందజేస్తామన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలోని ప్రజలు, విద్యార్థినీవిద్యార్థులు, అధికారులు, అనధికారులు, స్వచ్ఛంద సంస్థలు, బ్రహ్మకుమారి యోగ సమాజం, వివేకానంద యోగా సంస్థ, యోగా శిక్షకులు, యోగా నేర్పే సంస్థలు అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వారికి ఐదు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణలో పాల్గొనే వారికి సర్టిఫికెట్ ని కూడా అందజేస్తామన్నారు. ఇందుకు సంబంధించిన లింకును కూడా తెలియజేస్తామని, ఆ లింకును ఓపెన్ చేసుకొని అందులో ఎన్రోల్ కావాలని ఆయన సూచించారు. ఈ అంశంపై మండల, జిల్లా స్థాయిలో పోటీలను కూడా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. యోగాంధ్ర– 2025 కార్యక్రమంపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా వారు విరివిగా ప్రచారం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఐదు నెలలుగా చేపట్టడం జరుగుతోందని, సమగ్రమైన స్వచ్ఛత జిల్లాగా జిల్లాను తీసుకురావాలని, ఇందుకోసం ఇంటింటి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు చెత్త సేకరణ మొదలవుతుందని, స్వయంగా చెత్తను అందించకపోతే తమ ఇంటి ముందు డస్ట్ బిన్ ని పెడితే చెత్త తీసుకొని డస్ట్ బిన్ అక్కడే పెట్టి వెళ్తారన్నారు. పెద్ద పెద్ద షాపుల యజమానులు పెద్ద డస్ట్ బిన్లను తయారుచేసి బయట పెట్టుకోవాలన్నారు. నగరంలో 174 గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లను గుర్తించామని, అక్కడ రెండు చొప్పున చెట్లను నాటడం జరిగిందన్నారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల వద్ద చెత్తను ఎవరు వేయరాదని, చెత్తను వేసే వారిపై అపరాధ రుసుములు వసూలు చేస్తామన్నారు. చెట్లను నాటినచోట వాటిని పక్కనున్న వారు సంరక్షించాల్సి ఉంటుందన్నారు. నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేదిస్తున్నామని, అందుకు ప్రత్యామ్నాయంగా ప్రజలు అరటి నారతో తయారు చేసిన బ్యాగులు, వస్త్రాలతో తయారుచేసిన బ్యాగులను ఉపయోగించాలన్నారు. అనంతపురం నగరాన్ని ఆహ్లాదకరమైన పట్టణంగా తయారు చేయాలని, ఇందుకు జిల్లా ప్రథమ పౌరుడిగా తాను కూడా పాటిస్తానని, ప్రజలు, అధికారులు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయరాదని, అనంతపురం మున్సిపాలిటీ ఎన్ఫోర్స్మెంట్ వాహనం త్వరలో ఏర్పాటు చేస్తామని, అందులో అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేసి అధికంగా రుసుములు విధిస్తారన్నారు. రుసుములు విధించడం తమ విధానం కాదని, కానీ స్వచ్ఛతలో భాగంగా తీసుకుంటున్న చర్యలను అర్థం చేసుకుని అందరూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఉద్దేశాన్ని అర్థం చేసుకొని పరిశుభ్రమైన పట్టణం, పరిశుభ్రమైన జిల్లాను తయారు చేసేందుకు భాగస్వామి కావాలన్నారు. నగరంలో ఇప్పటికే 56 షాపులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధిస్తున్నామని, ఇందుకు సంబంధించి పబ్లిక్ నోటీస్ కూడా జారీ చేశామన్నారు. ప్లాస్టిక్ ని వినియోగిస్తే బుధవారం నుంచి షాపులపై జరిమానాలను కూడా వసూలు చేస్తామన్నారు. ప్లాస్టిక్ వినియోగిస్తే షాపుల వారికి మొదటిసారి 2,500 రూపాయలు, రెండోసారి 5,000 షాప్ సీజ్ చేయడం, ప్లాస్టిక్ వస్తువులు కలిగి ఉంటే మొదటిసారి 20,000 రెండోసారి 40,000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. పెద్ద షాపులు అయితే 25,000 మొదటిసారి 50,000 రెండవసారి జరిమానా విధించడంతోపాటు వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, డిఎస్డిఓ ఉదయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## రేపు కుప్పానికి చంద్రబాబు

**కుప్పం–(నవభూమి) :**ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం పర్యటన ఖరారైంది. కుప్పంలో జరుగుతున్న ప్రసన్న తిరుపతి గంగమాంబ జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించనున్న విశ్వరూప దర్శనానికి సీఎం హాజరుకానున్నారు. అమ్మవారిని దర్శించుకుని.. పట్టు వస్త్రాలు సమర్పిస్తారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లలో అధికార యంత్రాంగం బిజీగా ఉంది. ఈ ఏర్పాట్లను సోమవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ పరిశీలించారు. అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైనింగ్‌లో భాగంగా గుడుపల్లె మండల పరిధిలోని ద్రావిడ విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. ఇక్కడ భద్రతా ఏర్పాట్లపై అధికారులు చర్చించారు. అనంతరం కుప్పం పట్టణంలోని గంగమాంబ ఆలయంవద్ద ఏర్పాట్లను పర్యవేక్షించి.. సిబ్బందికి సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పాలకమండలి సభ్యుడు వైద్యం శాంతారాం, ఏఎస్పీ నందకిషోర్, డీఎస్పీ పార్థసారథి, పీఆర్ఎసఈ చంద్రశేఖర్‌రెడ్డి, డిస్ట్రిక్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, కుప్పం ఆర్డీవో శ్రీనివాసరాజు, ఏఆర్ డీఎస్పీ పి.మహబూబ్‌బాషా, మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.పర్యటన వివరాలిలా..సీఎం బుధవారం ఉదయం 10.50 గంటలకు విజయవాడనుంచి విమానంలో బయల్దేరి 11.50కి బెంగళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడినుంచి హెలిక్యాప్టర్‌లో బయల్దేరి మధ్యాహ్నం 12.30 గంటలకు ద్రావిడ విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌లో దిగుతారు. తర్వాత రోడ్డు మార్గాన 12.50 గంటలకు గంగమాంబ ఆలయం చేరుకుని అమ్మవారి విశ్వరూపాన్ని దర్శించుకుని ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, సారె సమర్పిస్తారు. ఆలయంనుంచి 1.30 గంటలకు బయల్దేరి హెలిప్యాడ్‌కు వెళ్తారు. ఇక్కడ కొద్దిసేపు గడుపుతారు. 2.30 గంటలకు బయల్దేరి మూడు గంటలకు బెంగళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.

అక్కడినుంచి సాయంత్రం 4గంటలకు బయల్దేరి 5.05 గంటలకు విజయవాడ చేరుకుంటారు.

## మేదరమెట్ల వద్ద కారు బోల్తా.. యువకుడి దుర్మరణం





**మేదరమెట్ల, మే 20 (నవభూమి)** ఏలూరు జిల్లా, దెందులూరు మండలం, కొవ్వలి గ్రామానికి చెందిన 7 గురు దైవదర్శన ప్రయాణం విషాదంగా ముగిసింది. తిరుపతి నుంచి సొంత గ్రామానికి తిరిగి వస్తుండగా, మంగళవారం ఉదయం సుమారు 6:30 గంటల ప్రాంతంలో కొరిసపాడు మండలం, మేదరమెట్ల గ్రామం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బాలాజీ బాయిల్డ్ రైస్ మిల్ ఎదురుగా, ఒంగోలు – గుంటూరు నేషనల్ హైవేపై అతివేగంతో కారు అదుపుతప్పి బోల్తా పడింది.పోలీసుల ప్రాథమిక విచారణలో, కారు డ్రైవర్ పూజారి లక్ష్మణరావు అతివేగంగా వాహనాన్ని నడపడమే ప్రమాదానికి కారణమని తేలింది. వేగాన్ని నియంత్రించలేకపోవడంతో కారు రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా కొట్టింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న సుంకర నాగరాజు (21) అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. కారులో ఉన్న మిగిలిన వారిలో ఇద్దరికి స్వల్ప రక్త గాయాలయ్యాయి. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న మేదరమెట్ల ఎస్.ఐ మహమ్మద్ రఫీ ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## క్లోజర్ పనులను వేగవతంగా పూర్తి చేయాలి : కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం. మే19.( నవభూమి ప్రతినిధి)** వివిధ గ్రామాల ద్వారా మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జల వనరుల డ్రైనేజీ విభాగం ఇంజనీర్లను ఆదేశించారు అమలాపురం కలెక్టరేట్లో మంగళవారం జలవనురుల డ్రైనేజీ విభాగం ఇంజనీర్లతో సంయుక్తంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ప్రస్తుత పనుల పురోగత లో ఉన్న వివిధ గ్రాండ్ల క్రింద మంజూరైన స్థితిగతులపై ఆయన సమీక్షించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జల వనరుల శాఖ మరియు సి ఎస్ ఆర్ టి ఆర్ 27 నిధులు ద్వారా మంజూరైన పనులు నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని తూడు తొలగింపు షట్టర్ మరమ్మత్తులు పనులు పై ప్రత్యేక శ్రద్ధ చూపించి అవసరమైన పనులను పట్ల మరింత శ్రద్ధ వహించి డెల్టా రైతాంగ సంక్షేమ అభ్యున్నతికి పాటుపడాలని రుతుపవనాలు వచ్చేలోగా పనులు పూర్తి చేయాలని ఖరీఫ్ సీజన్లో రైతులకు సజావుగా సాగునీరు అందించాలని మురుగనీరు పారుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జలవనురుల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ బి శ్రీనివాసరావు జిల్లా డ్రైనేజీ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం వివి కిషోర్ వివిధ డివిజన్ల ఇంజనీర్లు సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను షెల్టర్లను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనివాస రావు



**బాపట్ల – నవభూమి :** మండల పరిధిలోని కట్టావాద తుమ్మలపల్లి పేరలీ పాడు, పెద గొల్లపాలెం గ్రామాల్లో ఉన్న తుఫాను షెల్టర్లను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనివాస రావు. ఆయన సచివాలయ సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. వెంటనే ప్రతి తుఫాను షెల్టర్ కు విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఎటువంటి విపత్కర పరిస్థితి ఎదురైనా ప్రజలను వాటిల్లోకి తరలించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## డిమాండ్‌కు అనుగుణంగా ఆధునీకరణ: కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం మే19.( నవభూమి ప్రతినిధి)** విద్యుత్ డిమాండ్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్తగా సబ్ స్టేషన్లు ఏర్పాటు ట్రాన్స్ఫర్మర్ టవర్ లైన్ల ఆధునీకరణ పనులు చేపట్టామని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు మంగళవారం అమలాపురం కలెక్టరేట్లో ఏపీ ట్రాన్స్కో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు జిల్లాలో రామచంద్రపురం డివిజన్ కొత్తపేట డివిజన్ ఆత్రేయపురం రావులపాలెం కొత్తపేట మండలాల్లో తప్ప మిగతా మండలాల్లో పవర్ కట్ ఉంటుందని అన్నారు ఏపీ ట్రాన్స్కో అధికారులు టవర్ల నిర్మాణం సందర్భాల్లో విధించి విద్యుత్ అంతరాయాల సమాచారం ఎప్పటికప్పుడు ముందుగానే తెలియజేయడం జరుగుతుందని రొటేషన్ పద్ధతిలో ఎవరికీ పెద్దగా ఇబ్బంది లేకుండా ఒక సబ్ స్టేషన్ లో ఉన్న నాలుగు ఫీడర్లు ఉంటే రోజుకు ఒక ఫీడర్ చొప్పున ఒక గంట పాటు విద్యుత్ అంతరాయాన్ని విధించడం జరుగుతుందన్నారు జిల్లా గ్రామీణ త్రాగునీటి సరఫరా విభాగానికి ఎటువంటి విద్యుత్ అంతరాయాలను విధించరాదని త్రాగునీటి అవసరాలకు విద్యుత్ సరఫరా ఉండాలని ఏపీ ట్రాన్స్కో ఇంజనీర్లను ఆదేశించారు. అనంతరం విశాఖపట్నం జోనల్ చీఫ్ ఇంజనీర్ బి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లాస్థాయి అవసరాల దృష్ట్యా సబ్‌స్టేషన్లు ట్రాన్స్ఫుర్లు విద్యుత్తు లైన్ల ఆధునీకరణ వంటి పనుల నిమిత్తం ఈ విద్యుత్ అంతరాయాలను 15 రోజుల పాటు విధించడం జరుగుతుందన్నారు దీనికి విద్యుత్ వినియోగదారులు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఎస్సీ ఎస్ రాజబాబు. గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి. విరుభాగాల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

